క్లుప్తంగా

మహిళల హక్కులు పరిరక్షించాలి



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రమాదేవి

పొన్నలూరు: మహిళల హక్కులు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.రమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సావాల్లో భాగంగా మండలంలోని శింగరబొట్లపాలెంలో బుధవారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలు వారి హక్కులు, చట్టలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు చేయకూడదన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజంలో పటిష్టమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడుతుందన్నారు.

దావీదుకు ఘన నివాళి



దావీదు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నేతలు

పామూరు: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నాయకులు మేళంగి దావీదు(46) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. భౌతికకాయాన్ని బుధవారం కొత్తపల్లెలోని ఆయన నివాసానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దావీదు భౌతిక కాయానికి జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బూత్ కమిటీ అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరాం శ్రీనివాసులు, ఆవుల రామకృష్ణ, మేళంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రతిష్ఠా మహోత్సవాలు



ప్రతిష్ఠా కార్యక్రమానికి ముస్తాబైన శ్రీవెంకటేశ్వర ఆలయం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని శీలం వారిపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు విజయ బాబూరావు తెలిపారు. ఈసందర్భంగా ప్రతిష్ఠా మహోత్సవానికి ఆలయం వద్ద యాగశాల, హోమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ భీమానాయక్

పామూరు: వ్యాపారులు దుకాణాల వద్ద విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ ఎం భీమానాయక్ అన్నారు. పామూరులోని వ్యాపార సంఘాలు, దుకాణాలదారులతో బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చోరీలను నివారించేందుకు, చోరీ జరిగిన సందర్భంలో గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. వ్యాపారులంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ వినియోగంతో ప్రమాదాల సమయంలో వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. సమావేశంలో పామూరు ఎస్సై టి.కిషోర్‌బాబు, సీఎస్‌పురం ఎస్సై ఆర్.సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

హనుమంతునిపాడు: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ ఎం రంగసుబ్బరాయుడు కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంఘా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా మంచినీటి బోర్లు, చేతి పంపు బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే బాగు చేయించాలన్నారు. సాగర్ జలాలు సక్రమంగా సరఫరా అయ్యేట్లు చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి సూచించారు.

గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేరా..?



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూతపడిన వాటర్ ప్లాంట్



దేవి సీ ఫుడ్స్ కంపెనీ వాహనంలో తాగునీరు సరఫరా చేస్తున్న దృశ్యం

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరమ్మతులకు గురైన వాటర్‌ప్లాంట్
- పట్టించుకోని అధికారులు
- దాత సాయంతో విద్యార్థులకు నీరు సరఫరా

సింగరాయకొండ:

కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యం కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటు కొన్ని నెలలుగా మరమ్మతులకు గురై మూతపడింది. గత ప్రభుత్వంలో వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురైతే కంపెనీ సిబ్బంది వచ్చి మరమ్మతులు చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయకపోవడంతో నెలల తరబడి మూతపడింది. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. విషయం తెలుసుకున్న దేవీ సీ ఫుడ్స్ కంపెనీ వారు ప్రతి రోజు తమ సొంత ట్యాంకర్లతో తాగునీరు తెచ్చి విద్యార్థుల దాహార్తిని తీరుస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 377 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి తాగునీటి అవసరాలతో పాటు మధ్యాహ్నం భోజనం చేయటానికి కూడా తాగునీరు అధిక సంఖ్యలో కావాల్సి ఉంటుంది.

> **ఫిర్యాదు చేశాం..కానీ ఎవ్వరూ రాలేదు:**
> పాఠశాలలో వాటర్‌ప్లాంటు కొద్ది నెలలుగా మరమ్మతులకు గురైంది. వాటర్‌ప్లాంట్ కంపెనీకి ఫిర్యాదు చేశాం. కానీ కంపెనీ మెకానిక్ రాలేదు. ప్రస్తుతం దేవి సీ ఫుడ్స్ కంపెనీ వారు ప్రతిరోజు వారి ఆటోలలో మినరల్ వాటర్ ను ట్యాంకర్ ద్వారా తీసుకుని వచ్చి విద్యార్థుల దాహార్తిని తీరుస్తున్నారు.
> కత్తి శ్రీనివాసరావు, ఎంఈఓ, సింగరాయకొండ

రేషన్ ఇస్తే..షాపు సీజ్ చేస్తా

- డీలర్లపై హుకుం జారీ చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు
- కూటమి వర్గీయులకు డీలర్‌షిప్‌లు కట్టబెట్టేందుకు కుయుక్తులు



5వ నంబర్ రేషన్‌షాపు మూసి ఉన్న దృశ్యం

సింగరాయకొండ: ఈనెల రేషన్ ఇస్తే మీ రేషన్ షాపులపై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తానని, రాజీనామా చేయాలని మండల కేంద్రంలోని మూడు రేషన్‌షాపులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారి హుకుం జారీ చేయటం తీవ్ర చర్చకు దారి తీసింది. మండలంలోని 10 గ్రామాల్లో 34 రేషన్ షాపులు ఉండగా వాటిలో 31 షాపులకు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిబంధనలకు విరుద్ధంగా తమ పార్టీ కార్యకర్తలను డీలర్లుగా ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ చేపట్టారు. ప్రస్తుతం షాపు నంబరు 5, 6, 9 దుకాణాలకు మాత్రమే పాత డీలర్లు ఉన్నారు. కానీ ఈ నెల ఈ ముగ్గురు డీలర్లను రాజీనామా చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హుకుం జారీ చేశారు. అందుకు విరుద్ధంగా 9వ నంబరు డీలర్ ఎలీషా ఈనెల 1వ తేదీ రేషన్ పంపిణీ చేస్తుండగా తనిఖీ నిర్వహించిన ఎన్‌ఫోర్స్‌మెంటు డీటీ శివరామకృష్ణ ఉండాల్సిన బియ్యం కన్నా అధికంగా బియ్యం ఉన్నాయని షాపు ను తాత్కాలికంగా మూతవేశారు. దీంతో 5, 6 నంబరు షాపుల డీలర్లు రేషన్ ఇవ్వాలంటేనే భయపడగా, చివరికి 6 వ నంబరు షాపు డీలర్ రాజీనామా చేస్తానని హామీ ఇవ్వడంతో రేషన్ పంపిణీ జరిగింది. ప్రస్తుతం 5 వ నంబరు షాపు డీలర్ షాపు తెరవకుండా కాలయాపన చేస్తున్నాడు. దీంతో ప్రతిరోజు షాపు వద్దకు వచ్చి తిరిగి వెళుతున్నామని, మూసి ఉంటుందని కార్డుదారులు ఆరోపిస్తున్నారు. ప్రతినెలా ఎండీఎం వాహనం ద్వారా కాకుండా షాపు వద్దకు వచ్చే రేషన్ తీసుకుని వెళ్తామని కార్డుదారులు చెబుతున్నారు. దీంతో ఈ రెండు షాపుల్లో ఈనెల రేషన్ ఇస్తారో లేదో అర్థం కాకుండా ఉందని అధికారులు వెంటనే రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సింగరాయకొండ: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ఇంగ్లిష్ మీడియంలలో ప్రవేశానికి 6వ తేదీ లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతికి 80 సీట్లు, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సీఈసీలో 80 సీట్లు ఉన్నాయన్నారు. ఏప్రిల్ 6వ తేది ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశాలకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు.

బాల బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



గోపాలపురంలో పిల్లలకు, తల్లులకు సూచనలిస్తున్న సూపర్‌వైజర్ పద్మజ

పామూరు: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ అన్నారు. మండలంలోని గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువులు నమోదుచేయాలని, సమయపాలన పాటిస్తూ పౌష్టికాహారం అందజేయాలని సూచించారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి



మర్లపాడులో యూనిట్ విద్యార్థులతో బాలాజీ

టంగుటూరు: విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా ఎదగాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి, టంగుటూరు ఎంఈఓ- 2 తన్నీరు బాలాజీ అన్నారు. మండలంలోని మర్లపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులతో ప్రమాణం చేయించి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీ, క్రమశిక్షణ, సేవాగుణం, ఉత్తమ పౌరసత్వ లక్షణాలు పెంపొందించే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఉన్నత విద్య, రైల్వే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని, విద్యార్థుల్లో సేవా గుణం అలవడుతుందని పేర్కొన్నారు. మండలంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించిన మొదటి స్కూల్ మర్లపాడు ఉన్నత పాఠశాల అని ఆయన అభినందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 108 యూనిట్లు నెలకొల్పినట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుడు వి. వెంకటనరసరాజు, స్కౌట్ మాస్టర్ జె. అంజయ్య, గైడ్ కెప్టెన్ పి. కౌసల్యలను అభినందించారు.

మహిళా దినోత్సవానికి భారీగా తరలిరావాలి



డాక్టర్ సురేష్‌ను సత్కరిస్తున్న మహిళా అధ్యక్షురాలు రమణమ్మ

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఈనెల 8వ తేది జరిగే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించే వేడుకలకు ఆహ్వానించేందుకు వచ్చిన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఈ వేడుకలకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సురేష్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి వేడుకలకు రావాలని ఆహ్వానం పలికారు. పార్టీ జిల్లా బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు పుట్టా వెంకట్రావు, నాయకులు దుంపా చెంచిరెడ్డి, దుంప యలమందారెడ్డి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు యనమల మాధవి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వసంతరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్ పాల్గొన్నారు.

దశ దినకర్మలో పాల్గొన్న ఆదిమూలపు



సింగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సురేష్

కొండపి: మండలంలోని కె.ఉప్పలపాడు నాయకుడు వాకా మధుసూదన్‌రెడ్డి తండ్రి వాకా సింగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. వారి స్వగృహంలో బుధవారం దశదిన కర్మకు నిర్వహించగా వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని వాకా సింగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాకా పిచ్చిరెడ్డి, మండల నాయకులు బచ్చల కోటేశ్వరరావు, పూసపాటి నర్సారెడ్డి, గ్రామ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ తన్నీరు మాధవ భార్య జ్యోతి, తన్నీరు చిన వెంకటమ్మల దశదిన కర్మకు వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి, ఆదిమూలపు సురేష్, పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి, చిన వెంకటమ్మ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి మన్నెం చిన వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ పల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వెన్నపూస రమేష్‌రెడ్డి, తన్నీరు మాల్యాద్రి, కట్టా కరుణాకర్, మన్నెం రవణయ్య, జ్యేష్ఠ వేణు పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని రామచంద్రాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పావులూరి నరశింహ తల్లి రత్తమ్మ దశదిన కర్మలో పార్టీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్తమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తాడికొండ రామచంద్రరావు, పాడిబండ్ల నాగేశ్వరరావు, డి.శంకరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి



పీసీపల్లి: రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు



పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ విజయ్‌కుమార్

కొండపి: రబీ సీజన్‌కు సంబంధించి పంటలు సాగు చేస్తున్న రైతులు పంట నమోదు, ఈ కేవైసీ ఆరో తేదీ లోగా పూర్తి చేసుకోవాలని వ్యవసాయాధికారి డి.విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని నెన్నూరుపాడు, గుర్రప్పడియ, ముప్పరాజుపాలెం, పెరిదేపి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామసభలు నిర్వహించి పంట నమోదు జాబితాను ప్రదర్శిస్తారని, 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పంట నమోదు వివరాల్లో అభ్యంతరాలు ఉంటే రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలన్నారు. రైతుల అభ్యంతరాలను సరిచేసి 22వ తేదీన తుది జాబితా రైతు సేవా కేంద్రంలో ప్రదర్శిస్తామని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందిన వారికి మాత్రమే ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాలు లభిస్తాయన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, జోత్స్న, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

పీసీపల్లి: రైతులంతా ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు అన్నారు. మండల పరిధిలోనే గుదేవారిపాలెం, చింతకుంపల్లి, వెంగళాయపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, రసూల్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి కె.రమణ అన్నారు. మండలంలో తిమ్మారెడ్డిపల్లి, హనుమంతునిపాడు రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏ పంట సాగు చేసినా ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించాలన్నారు. ఏఈఓ గోపికృష్ణ, వీపీఏలు ఆర్ సుప్రియ, షేక్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

టంగుటూరు: ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న పశు బీమాను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ సుధీర్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాడి రైతులకు గేదెలు, ఆవులు అనారోగ్యంతో మరణిస్తే బీమా వర్తిస్తుందన్నారు. గేదెలు, ఆవుల విలువ బట్టి రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు బీమా వస్తుందన్నారు. బీమా ప్రీమియం 80 శాతం ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులు 20 శాతం చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఒకసారి బీమా చేస్తే మూడేళ్ల వరకు వర్తిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ నిధులు 90 శాతం సబ్సిడీతో మినీ గోకులాలు అందిస్తున్నారన్నారు. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కనిగిరిరూరల్: బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు టైలరింగ్ శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ కులాలకు చెందిన మహిళలు టైలరింగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18–45 వయసు కలిగిన మహిళలు ప్రత్యేక యాప్ ద్వార శిక్షణా కేంద్రం వద్ద గానీ, , ఎంపీడీఓ కార్యాలయంలో, లేదా సచివాలయంతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 90 రోజుల పాటు శిక్షణ అనంతరం కుట్టు మిషన్ అందజేస్తామని చెప్పారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం

- డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చైతన్య

కనిగిరిరూరల్: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణలు డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సీపీఆర్ ద్వారా ప్రాణపాయ స్థితి మనిషిని కాపాడవచ్చని తెలిపారు. గుండెపోటు, గుండెలకు సంబంధించిన వివిధ రకాల సమస్యలతో ప్రాణాప్రాయ సమయంలో ఉన్నప్పుడు సీపీఆర్ విధానం ద్వారా ప్రథమ చికిత్స చేసి ఏ విధంగా ప్రాణాలను రక్షించాలో సూచించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్, బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే నాయబ్ రసూల్, ఈర్ల విజయరామరాజు, సీఐ ఎస్‌కే ఖాజవలి, కనిగిరి, పీసీపల్లి, హెచ్‌ఎంపాడు ఎస్సైలు టి.శ్రీరాం, కె. మాధవరావు, జి.కోటయ్య, హెచ్‌ఎం బొప్పరాజు సుబ్బారావు, ఆర్‌ఎంపీ రసూల్, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వరలక్ష్మి

పొన్నలూరు: గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పని చేయాలని మండల ప్రత్యేక అధికారి డి.వరలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వం సూచించిన ఎంఎస్‌ఎం సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, పీ4 సర్వేను సకాంలో పూర్తి చేయాలన్నారు. స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛాంధ్రాలో భాగంగా గ్రామ పంచాయతీల్లో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లును వాడకంలోకి తేవాలన్నారు. ఎంపీడీఓ సుజాత, ఇరిగేషన్ ఏఈ రవికుమార్, ఈఓఆర్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీలను పెంచాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస ప్రసాద్

కొండపి: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసప్రసాద్ షన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలన్నీ సకాలంలో 100 శాతం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు సంతకాలు చేయాలని, ఇతర పనుల నిమిత్తం వెళ్లేటప్పుడు రిజిస్టర్లో పని పేరు నమోదు చేసి వెళ్లే సమయాన్ని నమోదు చేయాలని సూచించారు. అధికారులు ఏ సమయాల్లోనైనా తనిఖీ చేస్తారని, అప్పుడు నిర్లక్ష్య సమాధానాలు చెప్పకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడీఓ రామాంజనేయులు, ఏపీఎం గోపీనాథ్, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



రైతులకు సూచనలిస్తున్న ఏఓ సంపత్‌కుమార్

సీఎస్‌పురం(పామూరు): కంది రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏఓ బి.సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని నల్లమడుగులు, కోవిలంపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన కందికి క్వింటా మద్దతు ధర రూ.7550 ఉందని, రైతులు మద్దతుధరకంటే తక్కువగా దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతులు సాగుచేసిన నూగు, బొబ్బర పంటలను పరిశీలించి యాజమాన్య పద్ధతులను వివరించారు. నెలాఖరులోగా రైతు రిజిస్ట్రీ పూర్తిచేసుకోవాలని సూచించారు. ఏఈఓ పావలి శ్రీనివాసులు, వీపీఏలు విజయభాస్కర్, హరీష్ రైతులు పాల్గొన్నారు.